GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT

Communal Harmony – General Administration Department – Steps taken to ensure and promote Communal Harmony in the State of Andhra Pradesh – Formation of State and District Level Communal Harmony Committee – Orders – Issued.

GENERAL ADMINISTRATION (SC.I) DEPARTMENT

***

G.O. Ms. No. 06 Dated.07 -01-2021

ORDER:

The State of Andhra Pradesh has always been famed for its communal peace and harmony. One would look back at the State's tranquility with humility and pride. People of the State of Andhra Pradesh have always demonstrated an immense ability to maintain equanimity . People of all castes ad religions have been in peaceful coexistence since ages and have adopted a progressive attitude in the State of Andhra Pradesh. However, the recent surge in attacks on the temples has raised many serious questions and has brought to light attempts of the vested interests to destabilize the communal harmony in the State.

2. What is particularly disturbing is the timing of these incidents. The people of the State of Andhra Pradesh have been subjected to immense suffering during the last few years. The erstwhile State was bifurcated in an unjust and inequitable manner, resulting in the successor State being economically deprived. During the period 2014-19, the State has witnessed unprecedented levels of policy paralysis resulting in the underperformance of the State on all critical fronts such as health, education, agriculture etc. These factors have necessitated robust corrective action. The present Government has focused on targeted and impactful interventions by formulating programmes that ensure equitable growth to enhance opportunities and consequently better lives for people. The present Government's schemes in sectors such as agriculture, health, education and women empowerment have received widespread appreciation.

3. The present Government has ensured that the beneficiary identification takes place in a transparent and objective manner regardless of the individual's caste, religion or political affiliations. The Government's conviction to implement all the programmes on the saturation basis has been lauded by the entire State and received accolades across the country.

4. Just when the State was demonstrating a good recovery, there has been another mishap. The State's economy has been very adversely impacted by the outbreak of the Covid-19 pandemic and it would take a while for the aggregate demand to regain its lost momentum. Despite the overwhelming difficulties and fiscal constraints, the Government could progress in its resolve to implement it pro-poor schemes. It would not be out of place to mention that, in these difficult times, the Government's programmes have contributed significantly in mitigating the economic distress in the State. Schemes such as YSR Aasara and YSR Cheyutha have

(Contd…2)

provided needy women sufficient funds. Further, the Government has adopted an innovative approach by making available to these women several investment avenues that would not only boost rural investment but would also ensure that, using the viable investment options, the beneficiaries would be able to secure not just gainful employment but also a sustainable source of income. The Government's programme 'Pedalandariki Illu', to construct 30.75 lakh houses for the eligible poor would kickstart construction activity in the State and give a huge boost to the economy besides providing massive employment to people belonging many occupational categories, thereby contributing to post-covid economic revival.

5. At this crucial juncture, the attempts by some vested groups to provoke communal sentiments could severely hamper the prospects of the economic revival of the State. The motive of these vested interested groups is to directly or indirectly cause the attacks on temples, subsequently make baseless insinuations and instigate communal violence with the hope that the Government's credibility would be damaged. It is imperative that stern action be initiated to prevent such occurrences in future.

6. Bearing in mind the far reaching economic and social implications of these developments and the urgent need to safeguard the religious sentiments of the people and promote religious harmony in the State, the Government of Andhra Pradesh hereby constitute the State Level Harmony Committee with the following composition:

1) Chief Secretary - Chairman
2) Director General of Police - Vice Chairman
3) One Representative, each from every religious community (Hindus, Muslims, Christians, Sikhs, Buddhists, Jains and Others)- Member
4) Principal Secretary, Home - Member
5) Principal Secretary, Endowments – Member
6) Principal Secretary, Minority Welfare – Member
7) Principal Secretary, GAD (Political)- Member Convener
8) Other Stake holders.

7. Similarly, at the District Level, District Communal Harmony Committee is formed with the following members:

1) District Collector - Chairman
2) Superintendent of Police - Vice Chairman
3) One Representative, each from every religious community (Hindus, Muslims, Christians, Sikhs, Buddhists, Jains and Others)- Member
4) Assistant Director, Minorities – Member
5) Assistant Director, Endowments – Member
6) Joint Collector (Rythu Bharosa & Revenue) – Member Convener

(Contd…3)

8. The following shall be the responsibilities of the State-level Communal Harmony Committee:

1) The committee will meet from time to time to discuss issues related to communal harmony spreading the message that all communities in the State are together, striving for the development of the state.

2) To prepare detailed State level Standard Operating Procedures for tackling situations which cause Communal Disharmony.

3) To prepare the guidelines related to the security plan for religious buildings, structures, and monuments of the State.

4) Time to time, formulate a programme / action Plan for increasing communal harmony in the State.

5) To take stock of action taken on the issues discussed by District Communal Harmony Committee.

6) To review all the cases booked under different section of IPC against the culprits for disturbing communal harmony at district level.

7) To take up programmes in school and colleges that inculcate the spirit of togetherness and communal harmony in the Children.

9. Similarly, following will be the responsibility of the District level Communal Harmony Committee:

1) In the event of occurrence of any disturbances in the District, which have the potential interfere with the communal harmony, the Committee will convene and take measure to ensure appropriate action in a timely manner to restore communal peace and harmony.

2) The Committee members should take up activities that will send a strong signal that all Communities in the district are together, striving for the development of district. The Committee will also convene meetings regularly at assembly constituency level to achieve the above. Depending n the social and religious composition of the assembly constituency the Committee will also co-opt members accordingly .

3) Take into account the occurrence of past disputes/ clashes and prepare an action plan to deal with similar cases.

4) Prepare the list of sensitive and hypersensitive areas, and periodically review the situation in such areas.

5) List out disputes over lands or any other issues that have the potential to trigger communal disputes / tensions and thus prepare an action plan to address them.

6) To prepare, approve and implement the security plan for all the religious buildings, structure and monuments in the districts.

(Contd….4)

7) The district level Committee will undertake frequent field visits for building confidence among the community members.

8) To review all the cases, booked under different sections of IPC against the culprits, for disturbing communal harmony at district level.

9) To take up programmes / action plan in school and colleges that inculcate the spirit of togetherness and communal harmony in the children.

10. The main objective of both State level and District level Communal Harmony Committees is to not only take up several confidence building measures and send across strong communication that all the communities in State/ District are together and that the communal harmony is central for the development of State/ District. The State Government is committed to expose and take stern action against the perpetrators of crimes against religious harmony.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

ADITYA NATH DAS
CHIEF SECRETARY TO GOVERNMENT

To
All the Departments of Secretariat.
The Director General of Police, A.P., Mangalagiri, Guntur District.
All the Collectors & District Magistrates of the State.
All the Heads of Departments of the State.
All the Commissioners of Police and Superintendents of Police.
The Home Secretary, Ministry of Home Affairs, Government of India,
North Block, New Delhi.

//FORWARDED::BY ORDER//

Section Officer (SC)

(Telugu version follows...)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

మత సామరస్యం – సాధారణ పరిపాలన శాఖ – ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత సామరస్యాన్ని ఉండేలా చూడటానికి మరియు ప్రోత్సహించడానికి తీసుకున్న చర్యలు – రాష్ట్ర మరియు జిల్లా స్థాయి మత సామరస్య కమిటీల ఏర్పాటు – ఉత్తరువులు – జారీచేయడమయింది.

సాధారణ పరిపాలన (ఎస్‌సి.I) శాఖ

జి.ఓ.ఎంఎస్.నెం.6 **తేది : 07-01-2021**

***

ఉత్తరువు :

మత శాంతి మరియు శాంతి సామరస్యానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎల్లప్పుడూ ప్రసిద్ధి చెందింది. రాష్ట్ర ప్రశాంతతకు సంబంధించి అణకువ మరియు ఆత్మగౌరవంతో గత స్మృతుల వైపుగా ఎవరైనా చూడవచ్చును. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడూ సమానత్వాన్ని కాపాడుకునేందుకు అపారమైన సామర్థ్యాన్ని ప్రదర్శించారు. అన్ని కులాలు మరియు మతాల ప్రజలు యుగయుగాల నుండి శాంతియుత సహజీవనంలో ఉన్నారు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రగతిశీల వైఖరిని అవలంభించారు. అయినప్పటికీ, ఇటీవల దేవాలయాలపై దాడులు జరగటం చాలా తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది మరియు రాష్ట్రంలో మత సామరస్యాన్ని అస్థిరపరచేందుకు స్వార్థ ప్రయోజనాల ప్రయత్నాలను వెలుగులోకి తెచ్చింది.

2. ఈ సంఘటనలు సంభవించిన కాలం చాలా బాధాకరమైనది. గత కొన్ని సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇదివరకటి రాష్ట్రం చాలా అన్యాయమైన మరియు అసమానమైన రీతిలో విభజించబడింది. ఫలితంగా మిగిలిన తదుపరి రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడి పోయింది. 2014-19 కాలంలో, రాష్ట్రంలో విధానపరమైన

నిర్ణయాలు అపూర్వమైన స్థాయిలలో స్తంభించుట జరిగింది. అందుచేత, ఆరోగ్యం, విద్య, వ్యవసాయం మొదలగు కీలక రంగాలలో రాష్ట్ర ప్రభుత్వ పనితీరు కుంటుపడింది. ఈ అంశాలకు బలమైన దిద్దుబాటు చర్య అవసరమైంది. ప్రస్తుత ప్రభుత్వం అవకాశాలను పెంచడానికి, తత్ఫలితంగా ప్రజలకు మెరుగైన జీవితాలను అందించడానికిగాను సమాన అభివృద్ధి ఉండేలా చూసే కార్యక్రమాలను రూపొందించడం ద్వారా లక్షిత మరియు ప్రభావవంతమైన జోక్యాలపై దృష్టిని సారించింది. వ్యవసాయ, ఆరోగ్య, విద్య మరియు మహిళా సాధికార రంగాలలో ప్రస్తుత ప్రభుత్వ పథకాలు విస్తృతంగా ప్రశంసలను అందుకున్నాయి.

3. ప్రస్తుత ప్రభుత్వం వ్యక్తుల కులం, మతం లేదా రాజకీయ సంబంధాలతో పనిలేకుండా ఒక పారదర్శకమైన మరియు లక్ష్యపూరిత రీతిలో ప్రయోజనాత్మక గుర్తింపు చోటుచేసుకునేటట్లు చూస్తుంది. అన్ని కార్యక్రమాలను సంతృప్త ప్రాతిపదికన అమలు చేయాలన్న ప్రభుత్వ ధృడనిశ్చయం యావత్ రాష్ట్ర ప్రశంసలను అందుకుంది మరియు దేశవ్యాప్తంగా కూడా ప్రశంసలను అందుకుంది.

4. రాష్ట్రం ఇప్పుడిప్పుడే ఆర్థికంగా పుంజుకుంటున్న సమయంలో, మరొక దుష్పరిణామం ఏర్పడింది. కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి వలన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చాలా ప్రతికూలంగా ప్రభావితమైంది మరియు కోల్పోయిన వేగాన్ని తిరిగి పొందడానికి మొత్తం డిమాండుకు కొంత సమయం పడుతుంది. అత్యధికమైన ఇబ్బందులు మరియు ఆర్థిక నిర్బంధాలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం పేదవారికి అనుకూలంగా ఉండే పథకాలను అమలు చేయాలన్న తన తీర్మానంలో పురోగతిని సాధించింది. ఈ క్లిష్ట సమయాలలో, రాష్ట్రంలోని ఆర్థిక ఇబ్బందులను తగ్గించడంలో ప్రభుత్వ కార్యక్రమాలు గణనీయంగా దోహదపడ్డాయని పేర్కొనడం సరిఅయినది. వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత వంటి పథకాలు అవసరమైన మహిళలకు తగినన్ని నిధులను సమకూర్చాయి. అంతేకాకుండా, ఈ మహిళలకు గ్రామీణ పెట్టుబడులను పెంచడమే కాకుండా,

ఆచరణీయమైన పెట్టుబడి ఎంపికలను ఉపయోగించి, లబ్ధిదారులు లాభదాయకమైన ఉపాధిని మాత్రమే కాకుండా సుస్థిరమైన రాబడిని కూడా పొందగలిగేలా అనేక పెట్టుబడి మార్గాలను ఈ మహిళలకు అందుబాటులో ఉంచడం ద్వారా ప్రభుత్వం ఒక వినూత్న విధానాన్ని అనుసరించింది. అర్హులైన పేదలందరికీ 30.75 లక్షల ఇళ్ళను నిర్మించడానికై "పేదలందరికీ ఇళ్ళు" అనే ప్రభుత్వ కార్యక్రమం రాష్ట్రంలో నిర్మాణ కార్యకలాపాలను ప్రారంభిస్తుంది మరియు అనేక వృత్తిపరమైన వర్గాలకు చెందిన ప్రజలకు భారీగా ఉపాధిని కల్పించడంతోపాటు, ఆర్థిక వ్యవస్థకు భారీగా ఊతం ఇస్తుంది. తద్వారా, కోవిడ్ అనంతర ఆర్థిక పునరుజ్జీవనానికి దోహదపడుతుంది.

5. ఈ కీలక సమయంలో, మతతత్వ మనోభావాలను రేకెత్తించడానికి కొన్ని స్వార్థ ప్రయోజన సంఘాలు చేసిన ప్రయత్నాలు, రాష్ట్ర ఆర్థిక పునరుజ్జీవనం యొక్క అవకాశాలను తీవ్రంగా దెబ్బతీస్తాయి. ఈ స్వార్థ ప్రయోజన సమూహాల ఉద్దేశ్యమేమిటంటే, దేవాలయాలపై ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దాడులను చేయించి, దరిమిలా, నిరాధారమైన తప్పుడు అభిప్రాయాలను కలిగించడం మరియు ప్రభుత్వ విశ్వసనీయత దెబ్బతింటుందనే ఆశతో మత హింసను ప్రేరేపించడం. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరుగకుండా కఠినమైన చర్యలు తీసుకోవడం అనివార్యం.

6. ఈ పరిణామాల విస్తార ప్రభావం గల ఆర్థిక మరియు సామాజిక చిక్కులను, ప్రజల మతపరమైన మనోభావాలను పరిరక్షించడానికి మరియు రాష్ట్రంలో మత సామరస్యాన్ని ప్రోత్సహించే సత్వర అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ క్రింది వారితో కూడిన ఒక రాష్ట్ర స్థాయి మత సామరస్య కమిటీని ఇందుమూలంగా ఏర్పాటు చేస్తుంది :

1. ప్రధాన కార్యదర్శి - ఛైర్మన్
2. పోలీసు డైరెక్టర్ జనరల్ - వైస్ ఛైర్మన్
3. ప్రతి మత వర్గం నుండి ఒక్కో ప్రతినిధి (హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, బౌద్ధులు, జైనులు మరియు ఇతరులు) - సభ్యుడు
4. ముఖ్య కార్యదర్శి, హోం - సభ్యుడు
5. ముఖ్య కార్యదర్శి, దేవాదాయ - సభ్యుడు
6. ముఖ్య కార్యదర్శి, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం – సభ్యుడు
7. ముఖ్య కార్యదర్శి, సాధారణ పరిపాలన శాఖ (పొలిటికల్) – సభ్యకన్వీనర్.
8. ఇతర భాగస్వాములు.

7. అదేవిధంగా, జిల్లా స్థాయిలో జిల్లా మత సామరస్య కమిటీని ఈ క్రింది సభ్యులతో ఏర్పాటు చేయడమయింది.

1. జిల్లా కలెక్టరు - ఛైర్మన్
2. పోలీస్ సూపరింటెండెంట్ – వైస్ ఛైర్మన్
3. ప్రతి మత వర్గం నుండి ఒక్కో ప్రతినిధి (హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, బౌద్ధులు) - సభ్యుడు
4. అసిస్టెంటు డైరెక్టరు – అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం - సభ్యుడు
5. అసిస్టెంటు డైరెక్టరు – దేవాదాయ – సభ్యుడు.
6. జాయింట్ కలెక్టరు (రైతు భరోసా, రెవెన్యూ) - సభ్య కన్వీనరు.

8. రాష్ట్ర స్థాయి మత సామరస్య కమిటీల బాధ్యతలు ఈ క్రింది విధంగా ఉంటాయి.

1. మత సామరస్యానికి సంబంధించిన అంశాలను చర్చించి, రాష్ట్రంలోని సామాజిక వర్గాలన్నీ సమిష్టిగా రాష్ట్రాభివృద్ధి కోసం కృషి చేయాలనే సందేశాన్ని విస్తృతపరచడానికి కమిటీ ఎప్పటికప్పుడు సమావేశమవుతుంది.
2. మత అసమతుల్యతలకు దారితీసే పరిస్థితులను నేర్పుగా ఎదుర్కోవడం కోసం సవివర రాష్ట్ర స్థాయి ప్రామాణిక నిర్వహణ కార్యవిధానాలను తయారు చేయడం.
3. రాష్ట్రంలోని మత సంబంధ భవనాలు, కట్టడాలు, స్మారక చిహ్నాల కోసం భద్రతా ప్రణాళికకు సంబంధించిన మార్గదర్శకాలను తయారు చేయడం.
4. రాష్ట్రంలో మత సామరస్యాన్ని పెంచడానికి ఎప్పటికప్పుడు ఒక కార్యక్రమం / కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం.
5. జిల్లా మత సామరస్య కమిటీచే చర్చించబడిన అంశాలపై తీసుకున్న చర్యలను సమీక్షించడం.
6. జిల్లా స్థాయిలో మత సామరస్యానికి భంగం కలిగించిన నిందితులపై ఐపిసిలోని వివిధ సెక్షన్ల క్రింద నమోదు చేసిన కేసులను సమీక్షించడం.
7. బాలలలో సమిష్టితత్వం మరియు మత సామరస్యం ఉండేలా చూడటానికి పాఠశాలలు మరియు కళాశాలల్లో కార్యక్రమాలను చేపట్టడం.

9. అదేవిధంగా, జిల్లా స్థాయి మత సామరస్య కమిటీ ఈ క్రింది వాటికి బాధ్యత వహిస్తుంది.

1. మత సామరస్యానికి భంగం కలిగించడానికి వీలుండే విధంగా జిల్లాలో ఏవేని సంఘటనలు చోటుచేసుకున్న సందర్భంలో కమిటీ సమావేశమయి, మత శాంతి, సామరస్యాన్ని పునరుద్ధరించే రీతిలో సకాలంలో సముచిత చర్యను చేపట్టేలా చర్యలను తీసుకోవడం.

2. కమిటీ సభ్యులు జిల్లాలోని అన్ని వర్గాలు కలిసికట్టుగా ఉన్నాయని, జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నాయనే గట్టి సందేశాన్ని పంపే విధంగా కార్యకలాపాలను చేపట్టాలి. పై లక్ష్యాన్ని సాధించడానికై శాసనసభ నియోజకవర్గం స్థాయిలో కమిటీ క్రమం తప్పకుండా సమావేశాలను కూడా నిర్వహించాలి. శాసనసభ నియోజకవర్గం సామాజిక, మత సంబంధ కూర్పు ఆధారంగా కమిటీ ఆ ప్రకారంగా సభ్యులను ఎంచుకోవచ్చు.

3. ఇంతకు ముందు చోటు చేసుకున్న వివాదాలు / సంఘర్షణలను పరిగణనలోకి తీసుకొంటూ, అదేతరహా కేసులతో వ్యవహరించడానికి ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం.

4. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాల జాబితాను తయారు చేసి, అట్టి ప్రాంతాలలో పరిస్థితిని నియతకాలికంగా సమీక్షించడం.

5. మత సంబంధ వివాదాలు / ఉద్రిక్తతలకు అవకాశం ఉన్న భూ వివాదాలు లేదా ఏవేని ఇతర అంశాలను జాబితాపర్చడం మరియు వాటిని పరిష్కరించడానికి కార్యాచరణను రూపొందించడం.

6. జిల్లాలలోని అన్ని మత సంబంధ భవనాలు, కట్టడాలు, స్మారక చిహ్నాల కోసం భద్రతా ప్రణాళికను తయారు చేయడం, ఆమోదించడం, అమలుపరచడం.

7. సామాజిక సభ్యులలో విశ్వాసాన్ని పెంపొందించడానికై జిల్లా స్థాయి కమిటీలు తరచుగా క్షేత్ర స్థాయి సందర్శనలను చేపట్టడం.

8. జిల్లా స్థాయిలో మత సామరస్యానికి భంగం కలిగించిన నిందితులపై ఐపిసిలోని వివిధ సెక్షన్ల క్రింద నమోదు చేసిన కేసులను సమీక్షించడం.

9. బాలలలో సమిష్టితత్వం, మత సామరస్యం ఉండేలా చూడటానికి పాఠశాలలు మరియు కళాశాలల్లో కార్యక్రమాలు / కార్యాచరణ ప్రణాళికను చేపట్టడం.

10. విశ్వాసాన్ని పెంపొందించే అనేక చర్యలను చేపట్టడం మాత్రమే కాకుండా రాష్ట్రం / జిల్లాలో అన్ని వర్గాలు సమిష్టిగా ఉన్నాయని మరియు రాష్ట్ర / జిల్లా అభివృద్ధి కోసం మత సామరస్యం కీలకం అనే గట్టి సందేశాన్ని పంపడం రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయి మత సామరస్య కమిటీల రెండింటి ప్రధాన ఉద్దేశం. రాష్ట్ర ప్రభుత్వం మత సామరస్యానికి భంగం కలిగించేలా నేరం చేసిన వ్యక్తులను గుర్తించి, కఠిన చర్య తీసుకోవడానికి కట్టుబడి ఉంది.

(ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారి పేరిట, వారి ఉత్తరువు క్రింద)

ఆదిత్యానాథ్ దాస్

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

ఈ క్రింది వారికి

సచివాలయ శాఖలన్నింటికి,

పోలీసు డైరెక్టరు జనరల్, ఆంధ్రప్రదేశ్, మంగళగిరి, గుంటూరు,

రాష్ట్ర కలెక్టర్లు మరియు జిల్లా మేజిస్ట్రేటులందరికీ,

రాష్ట్రంలోని శాఖాధిపతులందరికీ,

పోలీసు కమీషనర్లు మరియు పోలీసు సూపరింటెండెంటులందరికీ,

హోం కార్యదర్శి, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, నార్త్ బ్లాక్, న్యూఢిల్లీ.

// ఉత్తరువుల మేరకు పంపడమయింది //

విభాగాధికారి (ఎస్‌సి)